# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

సోమవారం 6 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 6, 2023
HYDERABAD
పేజీలు PAGES : 16




## మల్కాజిగిరి మనదే
- కారెక్కిన మాజీ కార్పొరేటర్

మంత్రి కేటీఆర్ సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్ శ్రీదేవి హన్మంతరావు, చిత్రంలో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ తదితరులు
– నేరేడ్‌మెట్, నవంబర్ 5

10



**మహేశ్వరంలో యువగర్జన**
మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలో ఆదివారం రాత్రి నిర్వహించిన యువగర్జన సభకు భారీగా తరలివచ్చిన యువకులు



**రోడ్ షో**
బోడుప్పల్‌లో ఆదివారం నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి, చిత్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్ రెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి తదితరులు

# గులాబీదే గెలుపు



సోమాజిగూడ డివిజన్ పరిధిలో ప్రచారంలో భాగంగా జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు

**సకలజనులు బీఆర్ఎస్ వైపే..**
- అభ్యర్థుల ప్రచారానికి ప్రజల బ్రహ్మరథం
- స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్న అన్ని వర్గాలు
- గ్రేటర్‌లో పండగ వాతావరణంలో ప్రచారం

లోపలి పేజీల్లో.. 6

ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థుల హవా కొనసాగుతున్నది. గ్రేటర్‌లో పండుగ వాతావరణంలో ప్రచారం జరుగుతున్నది. బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజార్టీయే లక్ష్యంగా ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి ఓటరును కలిసి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. కలిసికట్టుగా చేస్తున్న ప్రచారానికి సకలజనులు మద్దతు పలుకుతున్నారు. విపక్షాల నాయకులు కూడా ఆయా పార్టీలను వదిలి కారెక్కుతున్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని విశ్వసిస్తున్నారు. ప్రచారంలో ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన చూసి బీఆర్ఎస్ పార్టీ గెలుపు నల్లేరు మీద నడకేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.
- సిటీబ్యూరో, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ)

## పోలింగ్ కేంద్రంలో క్యూ తక్కువే ఉంది
- త్వరగా వచ్చి ఓటేయండి
- ఓటర్లకు క్యూ లైన్ల అప్‌డేట్ మెసేజ్
- గ్రేటర్‌లో తొలిసారి టెక్నాలజీ ఆధారిత సేవలు
- ఓటింగ్ పెంచేందుకు అధికారుల ప్రయత్నం

III



**కూతురు కండ్ల ఎదుటే.. ఏఆర్ ఎస్‌ఐ ఆత్మహత్య** 9

## సకల సౌభాగ్యనగరి..
- 38 మోడల్ మార్కెట్లు.. 270 జిమ్ సెంటర్లు
- 9 మల్టీపర్పస్ ఫంక్షన్‌హాళ్లు ఇప్పటికే అందుబాటులోకి..
- తొమ్మిదిన్నరేండ్లలో ఊహించని అభివృద్ధి
- మౌలిక వసతుల కల్పనలో ఆదర్శంగా మహానగరం

సెంటర్ స్ప్రెడ్‌లో..

భాగ్యనగరంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నది. సకల వసతులతో అలరారుతున్నది. ప్రతి రంగంలో గణనీయమైన ప్రగతిని నమోదు చేస్తున్నది. పేదలు, సామాన్యులను అక్కున చేర్చుకుని వారికి అవసరమైన వసతులను కల్పించి.. తెలంగాణ ప్రభుత్వం మనసున్న సర్కారుగా నగరవాసుల్లో చెరగని ముద్ర వేసుకున్నది.
- సిటీబ్యూరో, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ)

